GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 11-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# పల్లెల్లో పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు...!

- కిరాణకొట్ల,హెూటల్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ముసుగులో మందు బాటిళ్ల అమ్మకాలు
- కేశంపేట మండలంలో అక్రమ వ్యాపారం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- ప్రజల్లో తీవ్రమవుతున్న వ్యతిరేకత

కేశంపేట ,(క్రైమ్ మిర్రర్):

గ్రామాల్లో అనధికార బెల్ట్ షాపులు ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి. టెండర్లలో వైన్ షాపులు దక్కించుకున్న నిర్వాహకులు గ్రామ గ్రామాన ఉన్న బెల్టు షాపుల ద్వారా ఏమ్మార్పీ ధర కంటే అధిక ధరకు మద్యాన్ని విక్రయించి అక్రమార్జనకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం టెండర్లను దక్కించుకున్నామని ప్రగల్భాలు పలికే మద్యం దుకాణదారులు బెల్ట్ షాపుల యజమానులతో కుమ్మక్కై ఒక్కో మద్యం బాటిల్ పై రూ 20 అధిక ధరను వసూలు చేయడం ఏమిటని మద్యం ప్రియులు ప్రశ్నిస్తున్నారు. గ్రామగ్రామాన కనీసం 10 నుంచి 15 బెల్ట్ షాపులు ఉంటున్నాయి. ఒక్కో షాపు నిత్యం రూ.5 వేల నుండి రూ.10 వేలకు మించి దందా సాగుతున్నట్లు తెలుస్తోంది. బెల్టు షాపుల ద్వారా ఒక్కో మద్యం సీసాపై ఏమ్మార్పీ ధర కంటే రూ.20కి పైగా అధిక ధర వసూలు చేస్తున్నారని మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులకు ఇవ్వాల్సిన మామూళ్లు కూడా తమ వద్ద గుంజుతున్నారని మందుబాబులు చెబుతున్నారు.



## ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ లోపం..

గతంలో పల్లెల్లో మధ్యాన్ని విక్రయిస్తే దాడులు చేసి మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసే ఎక్సైజ్ శాఖ అధికారులు పల్లెల్లో విచ్చలవిడిగా బెల్టు షాపులు వెలుస్తున్న పట్టించుకోవడంలేదనే ఆరోపణ ఉన్నాయి. గ్రామాల్లోని బెల్టు షాపుల్లో మద్యం క్రయ విక్రయాల గురించి ఎక్సైజ్ అధికారులకు పూర్తి సమాచారం ఉంటుందని అయినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం వెనక అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

2లో

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా... తస్మాత్ జాగ్రత్త ..!

- ఇదే అదునుగా దొంగలు తమ చేతివాటాన్ని చూపిస్తారు
- చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపడతాం
- ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను తమతో పాటే తీసుకెళ్లాలి
- జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం

5లో

# తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగా ల పేరిట భారీ మోసం

- ముఠా గుట్టురట్టు చేసిన పోలీ సులు
- తప్పించుకొని తిరుగుతూ ప ట్టుబడ్డ ప్రధాన నిందితుడు
- ఐదుగురిపై ఆదిలాబాద్ వన్ టౌన్ లో కేసు, ముగ్గురి అరెస్ట్
- అనంత్ ఈ సొల్యూషన్, వి ద్యాదాన్ ఎన్జీవో ఆర్గనైజేషన్ పేరుతో నకిలీ జాబ్ మోసం
- కేంద్ర ప్రభుత్వ సి ఎస్ ఆర్ ని ధులు కాజేయాలని, నకిలీ ఉ ద్యోగాలను ఇప్పించి మోసం చే సిన ముఠా
- ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలో వందలాది మంది బాధితులు
- నిందితుల మొబైల్ ఫోన్లు, నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్స్ స్వాధీనం

2లో

# చిట్యాల హైవే పై మత్తు గుట్టురట్టు

- ధాబా యజమాని అరెస్ట్..
- 9 కిలోల ఓపియం స్వాధీనం.
- ఈగిల్ ఫోర్స్, నల్లగొండ పోలీసుల మెరుపు దాడి
- నిందితుడి నుంచి స్మార్ట్ ఫోన్, నగదు సీజ్



2లో

# పల్లెల్లో పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు....!

ఒకప్పుడు బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి, కేసులు పెట్టి, తహసీల్దార్ల ఎదుట హాజరుపరిచి బైండోవర్ కేసులు పెట్టేవారు. దాడులకు ముందే బెల్ట్ నిర్వహకులకు ముందస్తు సమాచారం ఇచ్చి, ఒకటి లేదా రెండు మద్యం సీసాలు పట్టుకుని, నామమాత్రపు అపరాధ రుసుం విధించి, వారికి కావాల్సింది తీసుకుని వెళ్లిపోయేవారు. ఇప్పుడు ఎక్సైజ్ అధికారులు మారారు. బెల్ట్ షాపులు లేకుంటే సారా మహమ్మారి విజృంబిస్తోందంటూ ఎక్సైజ్ అధికారులే బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

**మండలంలో ఇలా...**

కేశంపేట మండలంలోని 29 గ్రామపంచాయతీలలో రెండు మూడు మినహా అన్ని గ్రామ పంచాయతీల్లో బెల్ట్ షాపులు ఉన్నాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో కలిపి 350 కి పైగా బెల్ట్ షాపులు ఉన్నాయంటేనే పల్లెల్లో మద్యం ఏ స్థాయిలో క్రయవిక్రయాలు జరుగుతుందనేది ఇట్టే అర్థం చేసుకోవచ్చు. పల్లెల్లో బెల్ట్ షాపులు బాగా వేసేందుకు ముఖ్య కారణం మద్యం దుకాణ దారుణం అంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వైన్ షాపులకు సంబంధించిన నిర్వాకుల అండదండలు పుష్కలంగా ఉండడంతో బెల్ట్ షాపుల నిర్వాహకులు గ్రామాల్లో ఒకరిపై ఒకరు ఆధిపత్యానికి దిగి గొడవలు పడుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. మండలంలోని మారుమూల పల్లెల్లో సైతం బెల్ట్ షాపులను ధైర్యంగా నిర్వహిస్తున్నారు.

**గ్రామాల్లో ఆందోళనలు**

గ్రామాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన బెల్ట్ షాపుల వల్ల ఎక్కడపడితే అక్కడ మందు ఏరులై పారుతోంది. దీంతో ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో అశాంతి నెలకొంటోంది. జనవాసాలకు దగ్గరగా మద్యం దుకాణాలు ఉండడంతో తాగుబోతులు ఎప్పుడు వీరాంగం సృష్టిస్తారు అన్న ఆందోళన నెలకొంది.

# కిష్టారెడ్డిపేట ను జిహెచ్ఎంసి డివిజన్‌గా ఏర్పాటు చేయాలి






**అఖిల పక్షం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష లు ప్రారంభం**

**భారీగా పాల్గొన్న స్థానిక నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు**

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 10:** సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ మండలంలోని 8 గ్రామ పంచాయతీలను కలిపి కిష్టారెడ్డిపేటను జిహెచ్ఎంసి డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. శనివారం కిష్టారెడ్డిపేటలో అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ.. పరిపాలన వికేంద్రికరనలో భాగంగా చిన్న చిన్న గా డివిజన్లు విభజిస్తే ప్రజలకు సులువుగా ఉంటుందని అన్నారు. 80 వేలు జనాభా ఉన్న కిష్టారెడ్డి పేట ప్రాంతం అనేక కాలనీలు ఉన్నాయని ఇంకా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆమీన్పూర్ కార్పొరేషన్ డివిజన్ లో తమ ప్రాంతాన్ని కలపడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయని అన్నారు. అధికారులు ఈ కార్పొరేషన్ విభజన పక్రియ సరిగా చేయలేదని మండిపడ్డారు. దాంతొ కిష్టారెడ్డి పేట ప్రాంతం ఎంతగానో నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దాని వల్ల ఇప్పుడు ఇప్పుడే ఎదిగే లేదుర్లకి రాజకీయ భవిష్యత్తు కూడ దూరం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తాము తెలంగాణ బిడ్డలమని తమకు పోరాటాలు దకొత్తకాదని, తమ కు కిష్టారెడ్డి పేట డివిజన్ వచ్చే వరకు ఈ నిరాహారదీక్ష లు విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి, వైస్ ఛైర్మెన్ నందారం నర్సింహా గౌడ్, మాజీ ఎంపిపి ఈర్ల దేవానంద్, మాజీ వైస్ ఎంపిపి దండ్ల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, కిష్టారెడ్డి పేట మాజీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ, మాజీ ఎంపీటీసీ దేవదానం, ఆలయ కమిటీ చైర్మన్ బైస సుధాకర్ యాదవ్, బీజేపీ ఆమీన్పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు, స్థానిక నాయకులు మాణిక్యం, మాజీ సర్పంచులు రవి, పాండు, భాస్కర్ గౌడ్, మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీలకు చెందిన మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో జరిగే శ్రీశ్రీ ఈదమ్మ మాంధాత మాతంగి బ్రహ్మోత్సవముల వాల్ పోస్టరు ను శనివారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్సవాలలో ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు ఎలాంటి ఆవాచనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్తులు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు పత్య నాయక్, చెరుకూరు గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, ఉపసర్పంచ్ చేర్క కొండల్, నరసింహ, రమేష్, సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, దేరంగుల వెంకటేష్, బిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివ కుమార్, సైదులు గౌడ్, నాగిళ్ల జగన్, ఎనుమల్ల రమేష్, ఎస్సీ



సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్ వరికుప్పల గణేష్, వస్పుల రంజిత్, లండం యాదగిరి, శ్రీరాములు, దార యాదయ్య, ముజాహిద్, లలితమ్మ, విమలమ్మ, కాజా, అషు, అజ్జు కుర్షిత బేగం, అమృతమ్మ, కళావతి, భారతమ్మ, కృష్ణయ్య, రంజిత్, గణేష్ నాయక్, రాము, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల హైవే పై మత్తు గుట్టురట్టు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** జాతీయ రహదారిపై ధాబా ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న మాదకద్రవ్యాల విక్రయాలను పోలీసులు గుట్టు రట్టు చేశారు. ఈగిల్ ఫోర్స్ తెలంగాణ మరియు నల్లగొండ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో భారీగా ఓపియం పాపీ హస్క్ పట్టుబడింది. శనివారం నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన గూర్నీత్ సింగ్ (24) చిట్యాల గ్రామ శివారులో 'డూన్ పంజాబీ ధాబా' నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా ఇతడు లారీ డ్రైవర్ల నుంచి తక్కువ ధరకు (కిలో రూ. 1800) ఓపియం పాపీ హస్క్‌ను కొనుగోలు చేసి, తిరిగి ఇతర డ్రైవర్లకు మూడు రెట్లు అధిక ధరకు (కిలో రూ. 6000) విక్రయిస్తున్నాడు. నిందితుడి కదలికలపై నిఘా ఉంచిన చిట్యాల ఎస్సై ఎం. రవి కుమార్ మరియు సిబ్బంది,శుక్రవారం రాత్రి ధాబాపై మెరుపు దాడి చేశారు. ఈ దాడుల్లో ధాబా గదిలో దాచి ఉంచిన 9 కిలోల ఓపియం పాపీ హస్క్ (విలువ సుమారు రూ. 54,000) మరియు ఒక వన్ ప్లస్ స్మార్ట్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని ఎన్డీపీఎస్ (యం డి పి ఎస్) చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐ పీ ఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ఉక్కుపాదం మోపుతున్నామని పోలీసులు తెలిపారు. యువత మరియు డ్రైవర్లు ఇలాంటి వ్యసనాలకు బానిసై ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల సరఫరా గురించి తెలిస్తే డయల్ 100 లేదా 8712670266 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన నార్కెట్‌పల్లి సీఐ కె. నాగరాజు, చిట్యాల ఎస్సై ఎం. రవి కుమార్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగా ల పేరిట భారీ మోసం

**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగా ల పేరిట నిరుద్యోగులకు గాలం వేసి భారీ మోసం చేసిన మూ ఠా గుట్టు ఆదిలాబాద్ పోలీసు లు రట్టు చేశారు. తప్పించు కుని తిరుగుతున్న ప్రధాన నిం దితుడిని సైతం పట్టుకున్నారు. అదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో అయిదుగురిపై కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేశారు. అనంత్ ఈ సొల్యూషన్ విద్యాథన్ ఎన్జీవో పేరిట ఆర్గనైజేషన్ ఏర్పాటు చే సి ఈ నకిలీలు జాబ్ ల పేరుతో మోసం చేశారు. అబశ్రీశ్రీ కేంద్ర ప్రభుత్వ సి ఎస్ ఆర్ నిధులు కాజేయ డానికి ఉద్యోగాల పేరుతో నకి లీ ఉత్తర్వులు ఇప్పించి ఈ మూఠ మోసం చేసింది. ఈ మోసం చేసిన నిందితుల నుండి పోలీసులు మొబైల్ ఫోన్లు నకిలీ అపాయింట్మెంట్ ఆర్డర్స్ కాపీలును స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రధాన నిం దితులకు సహకరించిన ఏజెం ట్లపై ఇదివరకే జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు కూడా నమోదయ్యాయి. ఇది వరకే అరెస్ట్ అయి రిమాండ్ కు కూడా పోయారు. అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ మూఠా గుట్టు రట్టు వివరాలు ఇలా ఉన్నాయి. జట్టబో యిన మధు కిరణ్ (45) వ/ కు మారస్వామి, వృత్తి: బిజినెస్/ సీఈవో ఆఫ్ అనంత ఈ సొ ల్యూషన్, విద్యాథన్ ఆర్గనైజే షన్ సభ్యుడు, నివాసం గీర మాజిపేట వరంగల్ ప్రస్తుతం మేడిపల్లి హైదరాబాద్, మా దాసి సుధాకర్ (48) వ/ వెంక టయ్య, వృత్తి: వ్యాపారం, నివాసం: వెంకటాపూరి గ్రామం, జఫేర్ గాడ్ మండలం హను మకొండ జిల్లా ప్రస్తుతం బోడు ప్పల్, హైదరాబాద్, నమ్మని సతీష్ (42) వ/ మల్లేశం, వృ త్తి: వ్యాపారం, నివాసం కళ్యా ణ్ నగర్ గోదావరిఖని లను పోలీసులు అరెస్టు చేశా రు.

# ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి..!!

- పాల్గొన్న వందలాది మంది అయ్యప్ప భక్తులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శివకేశవ ఆలయంలో గురుస్వామి పొడిశెట్టి రమేష్ ఆశీస్సులతో ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చారి మరియూ 36 వ మెట్టు గురుస్వామి సిరిపురం సుధాకర్ మంత్రోచ్ఛారణలతో అయ్యప్ప మాలధారణ భక్తుల సమక్షంలో ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇరుముడిని శిరస్సుపై ధరించి స్వాములు, భక్తితో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు, భారీగా అయ్యప్ప ఇరుముడులు ఉండడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. దీంతో శివాకేశవ ఆలయం శరణు ఘోషతో మార్మోగిపోయింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వఅబశ్రీశ్రీహించారు. కార్యక్రమంలో



భక్తులు, గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాములు పెద్దఅబశ్రీశ్రీసంఖ్యఅబశ్రీశ్రీలో పాల్గొన్నారు.

# రజక ఫెడరేషన్ వద్దు....రజక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరిన గోపి రజక

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- 1000 కోట్ల బడ్జెట్ కేటాయించి చైర్మన్ను నియమించండి

**దౌల్తాబాద్, జనవరి 10(క్రైమ్ మిర్రర్):** ప్రజా సంక్షేమ ప్రభుత్వంలో రజకుల సంక్షేమం కోసం 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో మాట్లాడిన ఏనుముల రేవంత్ రెడ్డి రజక ఫెడరేషన్ను రద్దు చేసి రజక కార్పోరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు బడ్జెట్ కేటాయించి చైర్మన్ను నియమించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం గోక పసల్వాద్ అధ్యక్షులు అమృతప్ప అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు దౌల్తాబాద్ వెంకటయ్య మాట్లాడుతూ రజకుల సంక్షేమాన్ని కోరుకునే ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసి బదుగు జీవుల అభివృద్ధికి బాటలు వేసి కొత్త శకానికి



నాంది పలకాలని కోరారు. విద్యా,ఉద్యోగ,ఉపాధి, డబుల్ బెడ్రూం, హెల్త్ కార్డులు, తెల్ల రేషన్ కార్డులు, వృత్తిదారులకు పింఛన్లు , జీవిత భీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, హరి నారాయణ,నర్సిములు , భీమప్ప, శ్యామప్ప , పెద్ద అనంతయ్య, చిన్న అనంతయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ సీనియర్ నేత మృతి -సంతాపం తెలిపిన నాయకులు

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము వెంకన్న ఆకస్మికంగా మృతి చెందారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి శనివారం వెంకన్న పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వెంకన్న చేసిన కృషి వెలకట్టలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణా నాయక్,మండల పార్టీ ఉపాధ్యక్షులు తోనుకనూరి



సైదులు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు కుంట్ల చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ బుచ్చి రెడ్డి, తాళ్ళ సింగారం సర్పంచ్ జటంగి నాగలక్ష్మి-గణేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల వీరారెడ్డి, పవన్ రెడ్డి, ఇమ్మడి విజయ్ కుమార్, పాల్వాయి పరశురాములు, మెట్టు ఆనంతరెడ్డి, మిర్యాల నర్సయ్య,పాల్వాయి కార్తీక్, పబ్బతి సుమన్, వెంకన్న, కొమ్ము శ్రీను, చంద్రయ్య,మాతంగి రాములు, కృష్ణా, రాజశేఖర్, పాల్వాయి నాగయ్య, షేక్ జహంగీర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** సిపిఐ శత వసంతాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్లో ఆవిర్భవించిన సిపిఐ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే ఉదన్నారు. శతవసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 18న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు సిపిఐ జాతీయస్థాయి నాయకులతో పాటు కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు వామపక్ష నాయకులు పాల్గొంటున్న ఈ సభకు మేధావులు యువతి యువకులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నరేష్ వెంకట్ గిరి పద్మ చైతన్య మల్సూరు తదితరులున్నారు.





# నల్లగొండలో జరిగిన రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నఉద్యమకారుల ఫోరం నాయకులు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఉద్యమకారుల ఫోరం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య, సుంకి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష తులసి దళ అర్చన

- అధిక సంఖ్యలో తరలి వచ్చి, మొక్కులు తీర్చుకున్న భక్తులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో లక్ష తులసి దళాల అర్చన కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. లక్ష తులసి దళాల అర్చన పురస్కరించుకొని స్వామివారికి



పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తులసి చెట్టు ముందు దీపం వెలిగించి, తులసి గాయత్రి మంత్రాలను 108 సార్లు జపించిన అనంతరం తులసి ఆకులను గోళ్లతో తుంచకుండా, వేళ్ళతో సహా జాగ్రత్తగా కోయాలి. సూర్యాస్తమయం తర్వాత, మధ్యాహ్నం, అర్ధరాత్రి తులసిని కోయకూడదు. శ్రీమహావిష్ణువు (లేదా మీకు ఇష్టమైన దేవుడు) విగ్రహం పాదాల వద్ద తులసి దళాలను ఉంచి అర్చన చేయాలి, ఎందుకంటే తులసి విష్ణువుకు ప్రీతిపాత్రమైనది.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ క్యాంపు



కార్యాలయంలో వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సీనియర్ నాయకులు కేక్ కటింగ్ చేసి పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్ర నాథ్, లక్ష్మీ కాంత్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి,బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్,సీనియర్ నాయకులు చంద్రశేఖర్,గ్రజఅ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, ఎస్ ఆర్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ సత్యమూర్తి వినోద్ యాదవ్ సయ్యద్ యూసుఫ్ బాయ్ ఫరీద్ సయ్యద్ మబ్బు, సంతోష్ రాందాస్ ముదిరాజ్, శ్రీరామ్, బాబు సత్యనారాయణ సంపత్ రావు, పిట్టల నాగరాజు,ఆశా, రోజా రమణి, పుష్పలత, శారద, ఇందిరా ప్రియదర్శిని,చిత్ర గోకుల్, ఇస్త్రారీ, తదితరులు పాల్గొన్నారు.



## సీతక్క అండతో కార్యకర్తలను ఆదుకుంటాం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మంత్రి సీతక్క అండతో ఆపన్న సమయంలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. శనివారం అకినేపల్లి మల్లారం గ్రామంలో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నాగుల రాంబాబు తల్లి ఆదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సాంబశివరెడ్డి పరామర్శించి ఓదార్చి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి దశదిన కర్మలకు ఖర్చుల నిమిత్తం రూ, 5000 నగదును ఆర్థిక సాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి,కటుకూరు శేషయ్య బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, తొండపు సంజీవరెడ్డి,చెట్టుపల్లి రాజు, రవి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్.మైనుద్దీన్ స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి

### జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్‌కి వినతి

**భువనగిరి, జనవరి 10(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ను కోరడం జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు రాచకొండ కమిషనరేట్ యాదాద్రి జిల్లాకు ఎస్పీ హెూదా వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ కి సన్మానించడం సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య , బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎలక్షన్లు శాంతియుతంగా, న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం. కాబట్టి, మున్సిపల్ కేంద్రంలో గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది. పోలీస్ పికెట్ల ఏర్పాటు: భువనగిరి జిల్లా పరిధిలోని మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ సంబంధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి. ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలి.

**ప్రజల భయాందోళన నివారణకై**

గ్రామాలలో ప్రజలు భయం లేకుండా, సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా ప్యాట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసుకోవాలి.

**కుల, రాజకీయ ఆధిపత్య నియంత్రణ:**

గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. స్వేచ్ఛా ఓటు హక్కు:



ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలి. ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలి. నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మందు, డబ్బు పంపిణీ నివారణ:**

ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండ అడ్డుకోవాలి. జిల్లా ఎస్పీ ని కోరడం జరిగింది. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండబోయిన సురేష్, బీసీ యువజన సంఘం ఉమ్మడిజిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద భావజాల వ్యాప్తి సమాజానికి హానికరం

- ఎదుర్కోవడం కోసం సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక రంగంలో కృషి పెరగాలి
- కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక విద్యార్థి యువజన మహిళా వ్యతిరేక విధానాలు
- బీవీ రాఘవులు, సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు

**భువనగిరి, జనవరి 10(క్రైమ్ మిర్రర్):** గ్రామాల్లో బిజెపి మతోన్మాద భావజాల వ్యాప్తి రోజు రోజుకు పెరుగుతున్నది దీనిని అణిచివేయడం కోసం గ్రామీణ స్థాయిలో సాంస్కృతిక రంగంలో మన కృషి పెరగాలని సిపిఎం పోలిక్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద భావజాల వ్యాప్తి అడ్డు అదుపు లేకుండా పెరుగుతుందని, కులం పేరుతో మతం పేరుతో మనుషుల మధ్య విషయాన్ని నింపి చీలికలు తీసుకొస్తుందని మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత మతోన్మాద భావాజాలం గ్రామీణ స్థాయిలో పెట్రేగిపోతుందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా బడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా గతంలో రైతుల పొట్టగొట్టే నల్ల చట్టాలను తీసుకురావడం, అనేక పోరాటాలు చేసి సాధించుకున్న లేబర్ కోడ్ లను నాలుగు చట్టాలుగా సవరణ చేయడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా పేరు మార్చుతూ చట్టాన్ని పూర్తిగా వ్యవసాయ కూలీలకు దూరం చేయాలని చూస్తుందని అదేవిధంగా విత్తన చట్టాన్ని తీసుకురావడం, విద్యుత్ సవరణ బిల్లును తీసుకురావడం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని ఆలోచనలు చేయడం అనేక రకాల ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకురావాలనే కుట్ర బిజెపి చేస్తుందని బిజెపి విధానాలు రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని గ్రామీణ స్థాయిలో రాష్ట్రాల హక్కులను కేంద్రం గుప్పిట్లో పెట్టుకుని పరిపాలన సాగిస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా బిజెపి చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు సాంస్కృతిక రంగంలో కృషి పెరిగి బిజెపి మతోన్మాద భావజాల వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మతోన్మాద భావజాలాన్ని పెంచుతూ మరొకవైపు కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ పరిపాలన సాగిస్తుందని రానున్న కాలంలో బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ మతం పేరుతో కులం పేరుతో బిజెపి చేస్తున్న రాజకీయాలను సిపిఎం గ్రామీణ స్థాయిలో ఎప్పటికప్పుడు ఎండగట్టాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు.సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్, సేవా , మహనీయుల జయంతులు, పండుగల ముసుగులో చాప కింద నీరుల గ్రామాల్లో పాకుతుంది. ప్రజల ఆలోచన మార్చి మతోన్మాద భావజాలాన్ని పెంచుతుంది. ఇది దేశానికి ప్రమాదకరంగా మారుతుంది అని మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని వారు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరీ, ఎండి పాష, బొడ్డుపల్లి వెంకటేష్, గుండు వెంకటనర్సు, దోడ యాదిరెడ్డి, మద్దేపూరం రాజు, బోలగాని జయరాములు, అవ్వారు రామేశ్వరి , రాచకొండ రాములమ్మ ,ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, గడ్డం వెంకటేష్ , మల్లేపల్లి లలిత, బల్గూరి అంజయ్య, కోట రామచంద్రారెడ్డి, గోశిక కరుణాకర్ మండల కార్యదర్శులు ధూపటి వెంకటేష్, పల్లెర్ల అంజయ్య పోతరాజు జహంగీర్, వేముల బిక్షం, ర్యాకల శ్రీశైలం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



# సంక్రాంతికి ఊరెళ్తున్నారా... తస్మాత్ జాగ్రత్త ..!

- ఇదే అదునుగా దొంగలు తమ చేతివాటాన్ని చూపిస్తారు
- చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపడతాం
- ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను తమతో పాటే తీసుకెళ్లాలి
- జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం



**కుత్బుల్లాపూర్, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) :** సంక్రాంతి పండుగకు సెలవులు రావడంతో ఊరికి వెళ్తున్నారా... అయితే తస్మాత్ జాగ్రత్త ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు తమ చేతివాటాన్ని చూపిస్తారని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఊరికి వెళ్లాలని జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు సైబరాబాద్ పోలీసులు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం సూచనలు..సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ వెంకటేశం తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నెంబర్ 871266329, 8712663221, స్టేషన్ హౌస్ ఆఫీసర్ నెంబర్ 8172663230 లకు సమాచారం ఇవ్వాలని కోరారు.



## విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలి

- అబిటాస్ పాఠశాలలో ఓపెన్ హౌస్ కార్యక్రమం...
- పాఠశాల చైర్మన్ కే.జైపాల్ రెడ్డి,డైరెక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి

**చౌటుప్పల్.జనవరి 10. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని అంబిటాస్ పాఠశాలలో ఓపెన్ హౌస్ అనే ఒక ప్రత్యేకమైన కార్యక్రమమును శనివారం పాఠశాల చైర్మన్ కె జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆచార్య రమేష్ గురూజీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులను, గౌరవించడం అలవాటు చేసుకోవాలన్నారు. ధ్యానం, మౌనం ఆధ్యాత్మిక యొక్క అర్థాన్ని వివరించారు.అలాగే తల్లిదండ్రులను వృద్ధాప్యంలో మంచిగా చూసుకోవాలని వారి అవసరాలను తీర్చాలని తల్లిదండ్రులకు ప్రతిరోజు సేవ చేయాలని తల్లిదండ్రులే మొదటి దైవం అని తెలిపారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాద పూజ చేశారు.స్కూల్ చైర్మన్ కె జైపాల్ రెడ్డి,డైరెక్టర్ పి శ్రీకాంత్ రెడ్డి,జ్యోతి, ప్రిన్సిపాల్ ఎస్ అంబిక, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరుకొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉంచాలి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (ఊర్కొండ):** ఊరుకొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్లోనే కొనసాగిస్తూ కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఊరుకొండ గేటు దగ్గర జేఏసీ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన పక్కన పెట్టి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుడ్ రెడ్డి ఊరుకొండ మండల ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా ఊరుకొండ మండలాన్ని జడ్చర్ల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి అందులో విలీనం చేయాలని చెప్పడం బాధాకరం అని పేర్కొన్నారు. ఊరుకొండ జేఏసీ కమిటీలో నిరసన దీక్షల ద్వారా ఎమ్మెల్యే అనిరుడ్ రెడ్డి ఆలోచనను విరమించుకోవాలని సూచించారు.

## సీఎం సహాయనిధి పేదలకు ఓ గొప్పవరం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ పరిధిలోని మధుర నగర్ వాసులు సి. రాజ్య లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక కుటుంబ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిసంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదిరెడ్డికి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, ప్రశాంత్ రెడ్డి, కొలన్ విక్రమ్ రెడ్డి, నవీన్ కుమార్, రాజ్ సుర పాల్గొన్నారు.



## ఘనంగా కిడ్జీ స్కూల్ వార్షికోత్సవం





**తుర్కయంజాల్, జనవరి 10:** తుర్కయంజాల్ రాగన్నగూడలోని కిడ్జీ స్కూల్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పరిణయ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్యప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కిడ్జీ స్కూల్ ఏపీ, తెలంగాణ సీనియర్ అకడమిక్ మేనేజర్ పద్మప్రియ, రీజనల్ ఆపరేషన్ హెడ్ ప్రదీప్, సీనియర్ టెరిటరీ మేనేజర్ భార్గవ్ మాట్లాడుతూ చిన్నారులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే తమ పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. చిన్నారుల్లోని ప్రతిభను వెలికితీసి, వారి ఎదుగదలకు, విజయాలకు తోడ్పాటునందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, సామ మహిపాల్ రెడ్డి, రాగన్నగూడ కిడ్జీ పాఠశాల హెడ్స్ సామ దివ్య, సామ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ ఓడిఎఫ్ కాలనీలో ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేసిన ఎల్ల రమేష్





పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 09: అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ఓడిఎఫ్ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు ఎల్ల రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ల రమేష్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళల ప్రతిభను వెలికి తీసేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎల్ల రమేష్ తన చేతుల మీదుగా అందజేశారు. కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలి

ఇంచార్జీ ఏవో జానయ్య



నూతనకల్ ( క్రైమ్ మిర్రర్): పట్టాదారు పాసు పుస్తకము కలిగిన ప్రతి ఒక్క రైతు కూడా కేంద్ర ప్రభుత్వం వారు ప్రస్తుతము ప్రవేశ పెడుతున్న భూధార్ పథకము మరియు భవిష్యత్తులో వ్యవసాయ రంగా ప్రవేశపెట్టబోయే వివిధ పథకాల నందు లబ్ధి పొందుట కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల ఇన్చార్జి ఏవో జానయ్య కోరారు. శనివారం ఒక ప్రకటనలో ఆయన తెలుపుతూ మీసేవా సెంటర్ లోఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. ప్రస్తుతము రైతు సెల్ ఫోన్ లకు వస్తున్న మెసేజ్లు ఫార్మర్ రిజిస్ట్రేషన్ను ప్రతి రైతు చేసుకోవాలని వ్యవసాయ శాఖ వారు పంపించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్ సెంటర్ల కు వచ్చే ముందు మీయొక్క ఆధార్ కార్డ్, ఆధార్ కార్డ్ కు లింక్ అయినటువంటి సెల్ నెంబర్ ను కూడా గూ ల కొరకు తీసుకొని వెళ్ళి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఈనెల 16వ తేదీ వరకు పూర్తి చేసుకోవాలని అన్నారు.

# నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

కుత్బుల్లాపూర్, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) : నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల సంప్రదాయ వేషధారణలో హాజరై పాఠశాల ప్రాంగణం పండుగ కళతో కళకళలాడింది. పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థులు వేసిన అందమైన ముగ్గులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భోగి పండుగను ప్రతిబింబించే భోగి మంటలు, హరిదాసు వేషధారణలు, కోలాటాలు, జానపద నృత్యాలు, సంప్రదాయ ఆటలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే ప్రసంగాలు, మన సంప్రదాయాలను గుర్తు చేసే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, పండుగల విలువలు మరింత బలపడినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, "సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలను



పాఠశాలల్లో జరుపుకోవడం ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందని, ఐక్యత, ఆనందం అలవడుతాయని" అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# ఘనంగా మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

భారీ ర్యాలీతో జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) : మల్కాజ్ గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా తరలివెళ్లి మైనంపల్లి హనుమంతరావు కి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ సాదు యాదవ్, మాజీ సర్పంచ్ కావాలి గణేష్, సాల్మన్ రాజ్, శ్రీశైలం యాదవ్, మహేందర్ రెడ్డి, నాయకులు, యువత, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# చౌటుప్పల్ లో రాచకొండ టీ పాయింట్ ప్రారంభించిన

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, జనవరి 10(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంనికి చెందిన వలిగొండ కిరణ్ చౌటుప్పల్ తంగడపల్లి రోడ్డులో రాచకొండ టీ పాయింట్ ప్రారంభించిన నారాయణపూరశీ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అనంతరం రాచకొండ టీ పాయింట్ ప్రోప్రేటర్ వలిగొండ కిరణ్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈనాడు రిపోర్టర్ కొండ శీను గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, వీరమల్ల కార్తీక్ గౌడ్, ధరణి సాయిలు,



మారగోని శంకర్ గౌడ్, ఎండి అర్షద్, ఈసం శివకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా గండ్రాతి పుల్లయ్య పటేల్ నియామకం

కూకట్ పల్లి, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) : శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోగల మంజీరా వాటర్ కార్యాలయం వద్ద హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడుగా గండ్రాతి పుల్లయ్య పటేల్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్ యాదవ్, కార్యదర్శిగా కుల్ల సోమయ్య పటేల్, కోశాధికారిగా గుద్దేటి వెంకన్న పటేల్, జాయింట్ సెక్రటరీగా ప్రశాంత్ రెడ్డి, గుద్దేటి అశోక్ పటేల్, జనరల్ సెక్రెటరీగా తూడి జానయ్య పటేల్, యాదవ్, రమేష్, సలహాదారులుగా బి నరేష్ వై ప్రభాకర్ రెడ్డి, ఆర్గనైజర్లుగా బోయిని మహిపాల్, ఉపేందర్ లు నియమకమయ్యారు. అనంతరం హైదర్ నగర్ టాటా మ్యాజిక్ యూనియన్ నూతన అధ్యక్షుడు గండ్రాతి పుల్లయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అధ్యక్షుడి పదవి బాధ్యతలు అప్పగించినందుకు మీ నమ్మకం వమ్ము చేయకుండా ఆటో యూనియన్ సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఆటో యూనియన్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పుట్టినరోజు వేడుకలు





**కూకట్ పల్లి, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) :** యువ కెరటం, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ జన్మదిన శుభసందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ కార్యాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి కేక్ కట్ చేసి యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లోని జగద్గురు శ్రీ రవిదాస్ మహారాజ్ మందిరంలో సమగర మోచి సంఘం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లోని శ్రీ రాజేశ్వరి ఓల్డేజ్ హోం లో కాలనీ వాసుల ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిస్టరీగా మారిన వ్యక్తి అదృశ్యం... ఏడాది గడిచినా దొరకని ఆచూకీ

**బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో ఘటన**

**బాలానగర్, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) :** స్వగ్రామానికి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలానగర్ సీఐ నర్సింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్ర, బాలానగర్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో నివసించే అల్వకొండ ప్రకాష్ (60) తన భార్య పద్మతో కలిసి మెదక్ జిల్లాలో ఉన్న తమ స్వగ్రామానికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 10, 2024 ఆదివారం రాత్రి ఇద్దరూ కలిసి ఆటోలో బాలానగర్‌లోని ఐడీపీఎల్ బస్టాప్‌కు చేరుకున్నారు. బస్టాప్ వద్దకు చేరుకున్న తర్వాత ప్రకాష్ తన భార్య పద్మను రాత్రి కావడంతో ఇంటికి తిరిగి వెళ్లిపోవాలని సూచించాడు. పద్మ, ప్రకాష్ బస్సు ఎక్కి వెళ్ళిపోతారని భావించి, వారు వచ్చిన ఆటోలోనే



ఇంటికి తిరిగి వెళ్లిపోయింది. అయితే, డిసెంబర్ 12 మంగళవారం నాడు పద్మ స్వగ్రామానికి వెళ్లగా, తన భర్త ప్రకాష్ అక్కడికి చేరుకోలేదని తెలిసింది. దీంతో ఆందోళన చెందిన ఆమె చుట్టుపక్కల వారిని, బంధువులను సంప్రదించినా ప్రకాష్ ఆచూకీ లభించలేదు. ఈ విషయంపై బాలానగర్ ఇన్స్పెక్టర్ నర్సింహారాజును సంప్రదించగా పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అల్వకొండ ప్రకాష్ అదృశ్యంపై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు. బస్టాప్ వద్ద ప్రకాష్ చివరిసారిగా కనిపించినందున ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**బాలానగర్, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతిరి సోమిరెడ్డి, జనరల్ సెక్రటరీ వంగాల వీరేందర్ రెడ్డి, కోశాధికారి ఇనుగాల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే రెడ్డి సంఘం సీనియర్ సభ్యులు డి. శంకర్ రెడ్డి, పి. మనోహర్ రెడ్డి, కె. విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు, సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు సంఘం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రశంసిస్తూ, నూతన సంవత్సరం అందరికీ శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు.



# శ్రీ వెంకటేశ్వర స్వామి నగల అపహరణపై వివరాలు అడిగి తెలుసుకున్న బండి రమేష్

**కూకట్ పల్లి, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి డివిజన్ సర్దార్ పటేల్ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నగలు ఇటీవల అపహరణకు గురైన సంగతి తెలిసిందే. ఈ విషయమై టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి శనివారం ఆలయాన్ని సందర్శించారు. చోరీ జరిగిన తీరుపై అసోసియేషన్ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూజారులు రమేష్ కి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సూరజ్ తివారి, లక్ష్మయ్య, సాయిబాబా చౌదరి, కుక్కల రమేష్, రాజు ముదిరాజ్, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, పిడికిలి గోపాల్ చౌదరి, మధు, రాజు పటేల్, కిట్టు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు టెంపుల్ చైర్మన్ నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో శనివారం కూకట్ పల్లి లోని కాంగ్రెస్ పార్టీ శ్రీ హేమ దుర్గ భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, కుక్కల రమేష్, రాజు ముదిరాజ్, కిట్టు ,రాజ్ పటేల్, నర్సింగ్ రావు, వరహాల స్వామి, అస్లాం, గంధం రాజు, కొప్పిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలి

**కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన శేర్లింగంపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు**



**కూకట్ పల్లి, జనవరి 10 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా. వ్యాఖ్యలను ఖండించి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి కొనసాగితే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.నిఖిల్, నరేష్ నాయక్, మధు, ఇంతియాజ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ సామ్యూల్, రాకేష్, తరుణ్, నరేష్, తౌసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పాలకీడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- పెండింగ్ కేసుల సమీక్ష, స్టేషన్ రికార్డుల పరిశీలన
- చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, మహిళల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన
- ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు
- జిల్లా ఎస్పీ నరసింహ

**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని పాలకీడు మండల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ నరసింహ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని, నేర నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల పరిశీలన, రిసెప్షన్, ఉమెన్ హెల్ప్ డెస్క్, లాక్‌అప్, ఎస్ హెచ్ఓ కార్యాలయం వరకు విస్తృతంగా తనిఖీలు జరిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దని సూచించారు. అనంతరం మాట్లాడుతూ, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి, వారి ఫిర్యాదులను మర్యాదపూర్వకంగా స్వీకరించి సత్వర న్యాయం చేయడం ప్రధాన బాధ్యత అని సిబ్బందికి వివరంగా సూచనలు ఇచ్చారు. సీసీటీవీ, సైబర్ అవగాహనకు ప్రత్యేక దృష్టి గ్రామాల్లో నేరాల నిరోధక చర్యల్లో భాగంగా సీసీటీవీ అమరికల అవసరాన్ని ప్రజలకు వివరించాలి, సైబర్ క్రైమ్, డయల్ 100 వంటివి ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించాలి అని సూచించారు. మద్యం, గంజాయి పై గట్టి చర్యలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై తక్షణమే



చర్యలు తీసుకోవాలని, గంజాయి, జూదం, అక్రమ ఇసుక, పీడీఎస్ రవాణా లాంటి అసాంఘిక కార్యకలాపాలపై స్పెషల్ ఫోకస్ పెట్టి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించి, రోడ్డు ప్రమాదాలు తక్కువ చేసేందుకు కృషి చేయాలని సూచించారు. పాత నేరస్థుల కదలికలపై ఎల్లప్పుడూ నిఘా ఉంచి, పెట్రోలింగ్ ముమ్మరం చేయడం ద్వారా ప్రజలకు భద్రతా భావం కల్పించాలి అని అన్నారు. ఎస్పీ వెంట సీఐ చరమంద రాజు, ఎస్ఐ కోటేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# నాగార్జున హైస్కూల్ ఘనంగా లో సంక్రాంతి వేడుకలు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శనివారం సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు రంగవల్లులు (ముగ్గులు) వేసి తమ సృజనాత్మకతను చాటారు. సాంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పండుగలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు నిర్వహించగా, వాటికి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకన్న విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ భారతీయ సంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో పండుగల పట్ల గౌరవం, ఐక్యతను



పెంపొందించాయని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 10:** తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి - భాస్కర్ దంపతులు శనివారం రోజున కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి (శ్రీవారిని) దర్శించుకోవడం జరిగింది.



# ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, తాజామాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా,బీర్ల ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బత్తిని ఉప్పలయ్య గౌడ్, సర్పంచులు సోలిపురం ఎల్లా రెడ్డి,పన్నాల సత్తి రెడ్డి,చిన్నం బీరప్ప,ఇంద్రాల అంజయ్య, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్యూఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# లిటిల్ బర్డ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్ పాఠశాల లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోరుగంటి శృతి మాట్లాడుతూ పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాలని అన్నారు. చిన్నారి విద్యార్థిని విద్యార్థులచే సాంప్రదాయంగా వేషాధరణ తో సంక్రాంతి పండగ పట్ల పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు. సంక్రాంతి ముగ్గులు, గాలిపటం ఎగురవేసి సందడి చేశారు. చిన్నారులు చేసిన వేషాధారణ నృత్యాలు పలువురిని అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భవాని , పూజిత , జ్యోతి పావని, శ్రీలత, లక్ష్మి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన
- సర్పంచ్-ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి
- జక్కిడి బాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 10(క్రైమ్ మిర్రర్):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు ఎడ్ల జంగయ్యకు 44,000 ల చెక్కు ను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, జక్కిడి బాల్ రెడ్డి, చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే యాదయ్య, బోయిని శంకరయ్య, భూషని బలరాం, ఉప్పల కృష్ణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, ఎండి యూసఫ్ ఖాన్, రహీం షరీఫ్, మెంగ యాదయ్య, లోకనాథం, కదారి శంకరయ్య, పాశం ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ యతీశ్వర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామ పంచాయతీ సర్పంచు ఎరుకల యతీశ్వర్ గౌడ్ నల్గొండ జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి రక్త హాస్పిటల్ ఎండి తొనుపునూరి ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచు ఎరుకల యతీశ్వర్ గౌడ్. రాఘవాపురం గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని



ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంపెల్లి వెంకటేష్,బాకీ శ్రీధర్, కూరెళ్ళ ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ ముందు సాష్టాంగ ప్రమాణం చేస్తూ మోకరిల్లిన మోడీ.

**యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రైవేటీకరణ చేయొద్దు.**

**ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలి.**

**అటవీ సంపద, ఖనిజ సంపద కోసమే మావోయిస్టులపై, ఆదివాసుల పై దాడులు.**

**రాజకీయ, వాణిజ్య, ఆధిపత్య ప్రయోజనాల కోసమే వెనిజులా పై దాడి.**

**సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు.**

**భువనగిరి, జనవరి 10(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వం ట్రంప్ ముందు వంగి సాష్టాంగముగా ప్రమాణం చేస్తూ మోకరిల్లుతున్నారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. శనివారం భువనగిరి సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని 140 కోట్ల జనాభాకు విశ్వగురు అని చెప్పుకునే మోడీ మౌనం పాటిస్తున్నాడన్నారు. భారతదేశానికి భంగం కలిగే విధంగా మోడీని మన దేశ నాయకత్వాన్ని అమెరికా అవమాన పరుస్తున్న నోరు విప్పడం లేదన్నారు. మోడీ ట్రంప్ కు ఫోన్ చేయకపోవడంతోనే భారత్ పై భారీగా వాణిజ్య జరిమానాలు ద్వైపాక్షిక బిల్లు పడ్డాయని రిపబ్లిక్ సెనిటర్ లిండ్సే గ్రహం వెల్లడించిన విషయాన్ని ప్రస్తావించారు. మోడీ ట్రంప్ తో 8సార్లు మాట్లాడారని భారత దేశ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా మన నాయకులు, విదేశీ మంత్రిత్వ శాఖ మాట్లాడుతుందన్నారు. ప్రపంచ టెర్రరిస్ట్ లాగా అమెరికా వెనిజులపై దాడి చేసి ఆ దేశపు అధ్యక్షులు మధురో, అతని భార్యను ఎత్తుకపోయి నిర్బంధించిన మోడీ మౌనం వీడడం లేదన్నారు. ప్రపంచ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ట్రంపు చర్యలను మోడీ ఖండించాలని డిమాండ్ చేశారు. వెనుజులపై అమెరికా టెర్రరిస్టుల మాదిరిగా వ్యవహరిస్తుంటే, భారతదేశం నాయకులు ఉభయులు చర్చించుకుని శాంతిగా ఉండాలని ప్రకటించడం సరైనది కాదన్నారు. నాకు సంతోషం కలిగించే విధంగా మోడీ వ్యవహరిస్తున్నాడని ట్రంప్ చులకనగా చూస్తున్నాడన్నారు. ఇది భారతదేశాన్ని చులకన చేయడమేనని పేర్కొన్నారు. అమెరికా చర్యలను అనేక ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయన్నారు. చైనా, రష్యా తో పాటు బ్రెజిల్, స్పెయిన్, కొలంబియా, మెక్సికో,ఉరుగ్వే సహా అనేక దేశాలు అమెరికా చర్య పై మండిపడుతున్నారన్నారు. ఒక దేశ సర్వ భౌమాధికారాన్ని అమెరికా ఉల్లంఘిస్తుంటే మన దేశం స్పందన లేదన్నారు. వెనుజులతోపాటు ఇక గ్రీన్లాండ్




పై ట్రంప్ కన్నేశారన్నారు. యుతోన్మాదిగా మారారని తెలిపారు. భారత్ పై ట్రంప్ మాట్లాడడం పై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించి మన గౌరవాన్ని కాపాడేందుకు మోడీ కృషి చేయాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న వివాద సమస్యలను సామరస్యంగా ద్వారా పరిష్కరిస్తామని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం నీ స్వాగతిస్తున్నామన్నారు. వివాదాస్పద సమస్యలను చర్చల ద్వారా, నిపుణుల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. రెండు రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీలు గా ఉన్న బిఆర్ఎస్, వైఎస్ఆర్సిపి అధికార పార్టీపై అక్కసు తో కాకుండా రెండు తెలుగు ప్రజల మధ్య సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి చొరవ చూపెట్టాలన్నారు. రాష్ట్రాలు ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయిన సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. కాల పరమితి ప్రకటించుకుని రెండు రాష్ట్రాలు ముందుకు పోవాలన్నారు.దకేంద్ర ప్రభుత్వం 2025లో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం స్థానంలో విబి జి రాంజీ చట్టాన్ని తీసుకురావాలని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రము దేశంలో అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉపాధి హామీ చట్టాన్ని వినియోగించుకుంటుందని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రం తీసుకొచ్చిన జి రాంజీ చట్టాన్ని వ్యతిరేకించడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టాన్ని 28 రోజులు మాత్రమే వాడుకున్నారన్నారు.

## సమస్యలు తెలుసుకునేందుకు బస్తీబాట

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** కాలనీల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో శనివారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పత్య నాయక్, ఆ వార్డు నాయకులు గుజ్జరి గోపి, చాంద్ పాషా, అచ్చయ్య, రమేష్ లతో కలిసి బస్తీబాట నిర్వహించారు. బస్తీబాటకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ కాలనీలో తిరుగుతూ కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ లైట్లు, త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధం మౌలిక వసతులపై ప్రజలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ భవిష్యత్తులో కూడా ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి



పనులు చేపట్టలేదని ఆరోపించారు. మున్సిపల్ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, ఎంగలి రఘు, కమటం వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, మాజీ ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు డేరంగుల వెంకటేష్,బిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివ కుమార్, సైదులు గౌడ్, నాగిళ్ల జగన్, ఎనుమల్ల రమేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్ వరికుప్పల గణేష్, వస్పుల రంజిత్, లండం యాదగిరి, శ్రీరాములు, దార యాదయ్య, ముజాహిద్, లలితమ్మ విమలమ్మ, కాజా, అషు, అజ్జు కుర్షిత బేగం, అమృతమ్మ, కళావతి, భారతమ్మ, కృష్ణయ్య పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 10:** గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ అన్నారు.ఆత్మకూరు(ఎం)మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ ఫౌండేషన్ చైర్మన్ బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గ్రామ సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్ తో కలిసి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని,కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కాశీనాథ్, మత్స్యగిరి, జిల్లా నాయకులు బొట్టు అబ్బయ్య, ఇంద్రారెడ్డి,సత్యనారాయణ, పాండు రంగారెడ్డి,భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ ఉదయ్ కుమార్,ఉప సర్పంచ్ తండ రమేష్,మండల నాయకులు బండి ఉప్పలయ్య, కోల సోమేష్, పొడుగు వెంకటేష్, మణికాంత్ ,టోర్నీ నిర్వాహకులు సుభాష్ రెడ్డి, మహేష్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి



**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని కాలనీ పిల్లలకు శనివారం రోజున గాలిపటాలు పంపిణీ చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఇంట సుఖసంతోషాలతో వికసించాలని కోరుకుంటూ ప్రతి ఒకరికి ముందస్తు సంక్రాతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## తుర్కపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ నిర్లక్ష్యం నిర్వాకం.

**ఓ గర్భిణీ మహిళకు తీవ్ర నిరాశ,నిట్టూర్పు ఎదురైంది**

**తుర్కపల్లి, జనవరి 10(క్రైమ్ మిర్రర్):** అర్ధరాత్రి పురిటినొప్పులతో తల్లడిల్లుతూ ప్రభుత్వ ఆస్పత్రి మెట్లెక్కిన ఓ గర్భిణీ మహిళకు తీవ్ర నిరాశ,నిట్టూర్పు ఎదురైంది. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో బండారి సద్గుణ అనే గర్భిణీకి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో నొప్పులు ఎక్కువ అవడంతో వెంటనే స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ డోర్లు బంద్ చేసి,ఏ ఒక్క వైద్యులు అందుబాటులో లేరని ఏ ఒక్క సిబ్బంది పట్టించుకున్న పాపానపోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.మండల కేంద్రంలో ఉన్న వారికే ఇలా ఉంటే మారుమూల గ్రామాల ప్రజలకు ఎలాంటి పరిస్థితి ఉందో అని ప్రజలు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్, అధికారులు హాస్పిటల్ పై దృష్టి సారించి మండల ప్రజలకు అందుబాటులో24గంటల వైద్య సేవలు అందేలా చూడాలని, హాస్పిటల్ స్థితిగతులపై ఎంక్వైరీ చేసి,బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆత్మకూరు[ఎం]మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జిల్లా రథసారధి ఊట్కూరి అశోక్ గౌడ్

క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 10: భారత జనతా పార్టీ ఆత్మకూరు(ఎం)మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమనాథ స్వామి ఆలయంపైన దాడి జరిగి 1000 సంవత్సరాలైన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ 1026 జనవరిలో గజిని మహమ్మద్ అమర్నాథ్ ఆలయంపై దాడి చేసి మందిరాన్ని కూల్చివేశాడు. విశ్వసం నాగరికతకు సంబంధించిన ఈ గొప్ప చిహ్నంపై అనాగరిక దండయాత్ర జరిగి 2026 నేటికి 1000 సంవత్సరాలు పూర్తవుతుంది.సోమనాథ్ మందిరం ఈ 1000 సంవత్సరాల సహనాన్ని పునర్జీవనాన్ని నిరంతరం నిలబడ్డానికి గుర్తుగా ఈ సంవత్సరానికి సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటాం.ఈ 1000 సంవత్సరాల ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ ఆలయం ఇప్పటికే సగర్వంగా వైభవపేతముగా నిలబడింది.ఈ మందిరం నిర్మాణం 75 వ వార్షికోత్సవం కూడా 2026 లోనే జరుగుతుంది.1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెర్చారు,1026 దండయాత్ర మూడు రోజులు పాటు జనవరి 8 9 10 కొనసాగింది.ఈ హృదయ విధారక గాయాన్ని స్మరించుకుంటూ సోమనాథ్ సమగ్రతకు



నీరాజనం అర్పిస్తూ ఈరోజు శివాలయంలో ఓంకార మంత్రాన్ని జపిస్తూ అభిషేకాలు అర్చనలు పూజలు హారతులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి,జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి,పాండు రంగారెడ్డి,బందారు సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి, పుల్లాయిగూడెం సర్పంచ్ నర్రాముల రామలింగం యాదవ్, ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,బిజెపి నాయకులు లోడి వెంకటయ్య,యాస వెంకట్ రెడ్డి, పరకాల రాంబాబు,యాస శ్రీనివాస్ రెడ్డి,మజ్జిగ లక్ష్మణ్, బబ్బూరి శివలింగం,ఎండి అబ్బాస్,ఉప్పలయ్య,ఉదయ్, బందారు సాయి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగాయత్రి కళాశాలలో రంగోళి పోటీలు



చౌటుప్పల్. జనవరి 10. క్రైమ్ మిర్రర్: సంక్రాంతి సంబరాలలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీగాయత్రి కాలేజీల ఆధ్వర్యంలో లక్కారం గ్రామ పరిధిలోని వివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పండగ విశిష్టత, సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని తెలిపే ముగ్గులు వేసి ఔరా అనిపించారు. పోటీ దారులను ప్రోత్సహిస్తూ తోటి విద్యార్థులను సందడి చేశారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భీమిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ “ఈ సంక్రాంతి మన సంస్కృతికి, సాంప్రదాయానికి నిదర్శన మన్నారు. ముగ్గులు మన జీవితాల్లో శుభాన్ని, సిరులను, ఆనందాన్ని, సంప్రదాయాలను తెలియజేస్తాయన్నారు. ఈ పోటీలో విద్యార్థినులు ప్రతి ఒక్కరూ తమ సృజనాత్మకతను, కళానైపుణ్యాన్ని, సాంప్రదాయాన్ని పండుగ స్ఫూర్తిని ప్రదర్శించారని కొనియాడారు. రాబోయే వార్షిక పరీక్షలు, జాతీయ స్థాయి పరీక్షలు ఐన నీట్ , జెఈఈ లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.అనంతరం శ్రీగాయత్రి కళాశాల చైర్మన్ బందారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ…సమయం బంగారం లాంటిదని ఒక్క నిమిషం కూడ వృధా చేయవద్దని, చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను అంతం చేసుకోవద్దన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కష్టపడి ఇష్టపడి చదవడం ఒకటే మార్గమని, సమాజానికి ఉత్తమమైన సేవలందిస్తూ మీకు,మీ తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు వారి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు.భోగి మంటలు వేసి ఆటపాటలతో,నృత్యాలతో కన్నులవిందు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దయాకర్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు, జూనియర్ కాలేజీ,డిగ్రీ కాలేజీ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం



క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 10: ఎమ్మెల్యే కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో తేదీ: 11/01/2026 ఆదివారం రోజున ఉదయం 9:00 గంటలకు యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ &, కళ్యాణ లక్ష్మి చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేయనున్నారు.ఈ సమాచారాన్ని మండలాల సర్పంచ్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లబ్ధిదారులకు సమాచారం అందజేసి కార్యక్రమంలో పాల్గొనాలని, లబ్ధిదారులు ఏదైని గుర్తింపు కార్డుతో ఈకార్యక్రమానికి హాజరైయ్యే వారు రాగలరని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్ల కళ్యాణ మహోత్సవానికి 20వేల రూపాయల ఆర్థిక సహకారం

**కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి**

క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం)జనవరి 10: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట(తుంబాయి) గ్రామస్తులు అందరు కలిసి భ్రమరాంబిక మల్లికార్జున స్వామిల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం కొరకు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోనీ నాంచారిపేట మధిరే (తుంబాయి )గ్రామంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల నూతన గుడి నిర్మాణం,త్వరలో కళ్యాణామహోత్సవ కార్యక్రమం ఉండగా కళ్యాణ మహోత్సవానికి, గుడి నిర్మాణానికి తుంబాయి గ్రామస్తులకు శశిధర్ రెడ్డి పౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి 20,116 రూపాయలు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ తరపున విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి,డైరెక్టర్ శ్వేతా రెడ్డి, తారారెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

